ఘనంగా పోచమ్మ బోనాలు



గన్నేరువరం: హన్మాజిపల్లెలో పోచమ్మ బోనాలతో మహిళలు



జమ్మికుంట: బోనాలతో బయలుదేరిన మహిళలు, కళాకారులు



గన్నేరువరంమాదాపూర్‌లో పోచమ్మ బోనాలతో మహిళలు



మానకొండూర్‌రూరల్: బోనాల ఊరేగింపులో గౌడ కులస్తులు

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె, మాదాపూర్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు నెత్తిన బోనంతో డప్పుచప్పుళ్ల మధ్య గ్రామవీధుల గుండా పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు రామంచ లక్ష్మారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని మానకొండూర్, శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని గౌడకులస్తులు ఆదివారం ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లకోసారి కులదైవానికి నిర్వహించే జాతరలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

జమ్మికుంట: మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. గ్రామంలో ఏప్రిల్ 3 నుంచి 7వ తేదీ వరకు రామాయణ నాటకం ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



హుజూరాబాద్‌రూరల్: రంగాపూర్ కల్వరి చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఫాదర్లు

ఘనంగా ఈస్టర్ డే

హుజూరాబాద్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. చర్చి ఫాదర్ ఈస్టర్ డే ప్రాముఖ్యత వివరించడంతోపాటు దైవసందేశం చదివి వినిపించారు. క్రైస్తవులు భారీగా చర్చిలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ పల్కల సతీశ్ కుమార్, సెక్రెటరీ సాల్లు బాబు, ట్రెజరర్ ప్రియాంక శరణ్, యూత్ సెక్రెటరీ రోహన్, గుడేపు రవి, అల్లెపు ఎలియా, డేవిడ్ రాజ్, ప్రతాప్, సంపత్, దుబాసి బాబు, సుకన్య, సుశీల, లలిత, సుమాంజలి, సునీత తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తోకలపల్లిలో యెహోవా నిస్సీ పరిశుద్ధ ప్రార్థన చర్చిలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పాస్టర్ జకార్య శిలువ ధరించి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని కల్వరి టెంపుల్ చర్చిలో ఫాదర్లు దానియేలు, డాక్టర్ నెల్సన్‌లు కేక్ కట్ చేసి దైవసందేశాన్ని చదివి వినిపించారు. ఏసు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. దమ్మక్కపేటలో కె. దేవదాసు, ధర్మరాజుపల్లి, కనుకులగిద్దెలలో కె. రాజు, ఇప్పలనర్సింగాపూర్‌లో ఉదయ్‌కుమార్, జూపాకలో డేవిడ్, కాట్రపల్లి, కొత్తపల్లిలో ఎస్.తిమోతి, పెద్దపాపయ్యపల్లిలో జాషువా, బాలస్వామి, పోతిరెడ్డిపేటలో ప్రమోద్, సింగాపూర్‌లో అశోక్, తుమ్మనపల్లిలో జాసఫ్, వెంకట్రావ్‌పల్లెలో ప్రసన్నరావు ప్రార్థనలు చేశారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మారుతినగర్‌లోని గెత్సమనే ప్రార్థన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి, హనుమడ్లపల్లిలోని బెరక బాపిస్టు ప్రార్థన మందిరంలో పాస్టర్ జాషువా ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, రామనాథం, మల్లయ్య, ఎర్ర సారయ్య, రమేశ్, కుమార్, ఎల్లస్వామి, మహేశ్, మొగిలితోపాటు క్రైస్తవ సహోదరి, సహోదరులు పాల్గొన్నారు.



జమ్మికుంట: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నీరు విడుదల చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రైతులు, నాయకులు

గంగాధర: వరదకాలువలోకి నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని కురిక్యాల శివారులోని వరదకాలువ వంతెనపై నిర్వహించిన రాస్తారోకోతో రాకపోకలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కిరణ్‌రెడ్డి ధర్నాను విరమింపచేసి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో కోనసీమగా ఉన్న చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పాలనలో కరువుసీమగా మారిందన్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రైతులను ఆగం చేస్తుందని, పదేండ్ల కేసీఆర్ పాలనలో వరదకాలువ జీవనదిలా ఉండేదని, పంటపొలాలకు నీరు ఇప్పించని మేడిపల్లి సత్యం అసమర్థతకు నిదర్శనమని, పంటపొలాలకు నీళ్లిచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు.

భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట: ప్రభుత్వం కేటాయించిన ప్లాట్(భూమి)ని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిధి ధర్మారం గ్రామానికి చెందిన పాత సత్యం, సామాజిక కార్యకర్త షేక్ షాబీర్ అలీ అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1989లో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ధర్మారం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనంబర్ 467/1లోని ప్లాట్‌కు రెవెన్యూ అధికారులు పట్టా, లొకేషన్, ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని, నిర్మాణం చేపడుతుండగా ప్లాట్ సమీపంలోని గందె మురళీధర్, జగదీశ్వర్, మాజీ నక్సలైట్ బయ్యాపు సమ్మిరెడ్డి కూల్చి వేశారు. ఈ విషయంపై అప్పటి పోలీసులు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా కబ్జా నుంచి వైదొలిగారని, ఆరోజు నుంచి కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్న క్రమంలో ధర్మారంకు చెందిన గందె మధు ప్లాట్ కబ్జా చేసేందుకు హద్దులు చెరివేశాడని, పోలీసులకు ఫిర్యాదు చేయగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గత నెలలో సీపీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని, గత నెల 26వ తేదీన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేశామని, చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో కుటుంబ సభ్యులతో ఆమరణ దీక్ష చేపడతామన్నారు.



మాట్లాడుతున్న బాధిత కుటుంబ సభ్యులు

ఉద్యోగ విరమణ సహజం



మానకొండూర్‌రూరల్: శాలువాతో సత్కరిస్తున్న సీఐ



తిమ్మాపూర్: లింగారెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంఈఓ, ఉపాధ్యాయులు

మానకొండూర్‌రూరల్: ఎంపీ ఎన్నికల బదిలీల్లో భాగంగా కొద్ది రోజుల క్రితం ఏఎస్సై ఎండీ బషీరొద్దీన్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఆదివారం ఉద్యోగ విరమణ సందర్భంగా సీఐ రాజ్‌కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ సహజమని మిగిలిన జీవితం ఆనందంగా గడపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది శంకర్, రాంనాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: సమాజ సేవలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ ఉండదని, వారు ఏదో ఒక విధంగా విద్యార్థులకు సేవలు అందిస్తారని చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీపీ కొత్త వినీత అన్నారు. చిగురుమామిడి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన దోమ లింగారెడ్డి ఉద్యోగ విరమణ పొందగా ఆదివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పలువురు వ్యాఖ్యానించారు. అనంతరం లింగారెడ్డిని శాలువాతో సత్కరించి మొమెంటో అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, లింగారెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

హుజూరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవరెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. నీళ్ల అందక వేల ఎకరాల్లో వరి ఎండిపోతోందని, ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలన్నారు. రబీ సీజన్ రైతుబంధు ఇంకా రైతుల ఖాతాల్లో జమకాలేదని, కౌలు రైతులకు రైతుబంధు అందజేయాలని కోరారు. ఎన్నికలకు ముందు వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిరసనలు చేపడతామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, జోన్ కమిటీ సభ్యులు వాసుదేవ్ ఉన్నారు.



మాట్లాడుతున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

చలివేంద్రం ప్రారంభం

విద్యానగర్(కరీంనగర్): నగరంలోని కమాన్ వద్ద విశ్వబ్రాహ్మ అఫీషియల్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ద్రోణాచారి ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరచారి, కోశాధికారి యాస్వాడ అంజయ్యలతో పాటు కట్ట వీరబ్రహ్మం, గాలిపెల్లి శంకరయ్య, యాస్వాడ చంద్రమౌళి, బండ్ల శివప్రసాద్, ఎర్రోజు భీష్మాచారి, బెజ్జంకి రవీందర్, చంద్రమోహన్‌రావు, కట్ట రామకృష్ణ, దేవరకొండ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

'సుడా' చైర్మన్‌ను కలిసిన వాకర్స్ అసోసియేసన్ సభ్యులు

కరీంనగర్ కార్పొరేషన్: సుడా చైర్మన్‌గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని ఆదివారం శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. శాతవాహన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ధర్మారం వెంకట స్వామి, పేరుక రాజేందర్, మాకల నర్సయ్య, శ్యాంప్రసాద్, పోచయ్య పటేల్, మోహన చారి, కనకా చారి, అంజన్ కుమార్, దశరథం పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న సభ్యులు

హుజూరాబాద్: హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మట్టెల తిరుపతి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆదివారం మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో సన్మానోత్సవం నిర్వహించారు. అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... పేదవారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. సన్మానించిన వారిలో ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేల్పుల రత్నం, అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి సుమన్, సీనియర్ జర్నలిస్ట్ మధుకర్‌రావు, లింగయ్య, ప్రకాశ్, శేఖర్, ప్రభాకర్, వెంకటస్వామి, రాజలింగం, ఐలయ్య, రాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

'రాజేందర్‌రావుకే టికెట్ కేటాయించాలి'

కరీంనగర్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావుకే టికెట్ కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులను తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు గండి గణేశ్, జిల్లా కోశాధికారి గడ్డం నాగరాజు, నగర అధ్యక్షుడు కాసారపు కిరణ్‌లు సంయుక్త ప్రకటనలో వేడుకున్నారు. వెలిచాల రాజేందర్‌రావుకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

నలుగురిపై కేసు నమోదు



పనులు ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఆదివారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారని ఫ్లయింగ్ స్క్వాడ్ టీం(ఎఫ్ఎస్‌టీ) ఇన్‌చార్జి సీహెచ్ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై నరేశ్ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో సీసీ పనులు చేపట్టడానికి రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. కాగా పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్ కోడ్ అమల్లో ఉండగా పనులను ప్రారంభించారని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీకిరణ్ గుర్తించి రాజశేఖర్‌కు సమాచారం అందించారు. వెంటనే ఎంసీసీ శంకర్‌తో కలిసి రాజశేఖర్ ప్రదేశాన్ని పరిశీలించారు. పనులను బండి తిరుపతి, కాంతాల రాజిరెడ్డి, మాడుగుల రామకృష్ణారెడ్డి, గంగాధర శ్రీకాంత్ ప్రారంభించారని రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గన్నేరువరం: అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కవ్వంపల్లి చంద్రయ్యపై కేసు నమోదు చేశామని ఎస్సై నరేశ్ తెలిపారు. మండలంలోని చొక్కారావుపల్లె గ్రామ శివారులోని బిక్కవాగు నుంచి జంగపల్లి గ్రామానికి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం పట్టుకున్నామని, అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

అదృశ్యం కేసు



వజీరాబీ

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన వజీరాబీ(56) ఈ నెల 29వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, బంధువులను సంప్రదించినా ఆచూకీ లభించకపోవడంతో కుమారుడు రఫీక్ ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి ఆదివారం తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గంగాధర: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి ఈసీజీ, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు నగేశ్, విజయేందర్ రెడ్డి సూచించారు.

విద్యార్థికి ఆపన్నహస్తం



విద్యార్థితో ఫౌండేషన్ సభ్యులు

చొప్పదండి: పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మారంపల్లి రాజు ఏడాది క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుమారుడు విశ్వక్‌సేన్ చదువు బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు పట్టణంలోని విద్యా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం సంస్థ సభ్యులు మాట్లాడారు. తాత దగ్గర పెరుగుతున్న విశ్వక్‌సేన్ చదువుకు అయ్యే ఖర్చు ఫౌండేషన్ భరిస్తుందని ప్రకటించారు. గతేడాది ఇద్దరికి ఆపన్న హస్తం అందించిన ఫౌండేషన్ సభ్యులు ఈ ఏడాది మరొకరికి అవకాశం కల్పించారు. సంస్థ ద్వారా నిరుపేదలకు న్యాయం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ తిరుపతి, సభ్యులు వెంకటేశం, నారాయణ, దాసరి మునిందర్, పైడ మహేశ్, సిరిపురం శేఖర్ పాల్గొన్నారు.

నియామకం



ఎన్నికైన సంఘం నాయకులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలో ఆదివారం మానకొండూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ఇస్కుల్ల ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా కొండ్ర సురేశ్, ఉపాధ్యక్షుడిగా పోగుల మహేందర్ ఎన్నికయ్యారు. సంఘం నాయకులు శ్రీనివాస్, సుమన్, రాజు, కవిత పాల్గొన్నారు.

ఏఐఏవైఎస్ కమిటీ

చొప్పదండి: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కదారి గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి అరవింద్‌ఎన్నికయ్యారు. పట్టణంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా జి.మోహన్, రాజమల్లయ్య, అంజయ్య, రత్నం, కనుకయ్య, శ్రీనివాస్, రాజలింగం, సునీల్, హరీశ్ పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

ఇల్లందకుంట: ఫ్రెండ్స్ ఆటోయూనియన్ అసోసియేషన్ ఇల్లందకుంట, జమ్మికుంట, మొగుళ్లపల్లి, టేకుమట్ల వివిధ మండలాలకు ఆదివారం యూనియన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. (మేదరివాడ టౌన్ ఆటో యూనియన్) అధ్యక్షుడిగా తోడేటి శ్రీనివాస్‌ను, మేదరివాడ అడ్డ అధ్యక్షుడిగా రామంచ స్వామి, ఉపాధ్యక్షుడిగా బందెల సతీష్,ప్రధాన కార్యదర్శిగా జోడు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మొక్కపల్లి కుమార్, కార్యదర్శిగా జంగపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా తిరుపతి, సలహాదారుడిగా గడ్డం రాజు,సోషల్‌మీడియా కన్వీనర్‌గా జితేందర్‌ను ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత

విద్యానగర్(కరీంనగర్): విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కల్యాణలక్ష్మీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో ఇమ్మడోజు హిమబిందు, తాడేరి నందినిల పెళ్లికి పుట్టింటి లాంచనాలు, రూ.8,116 నగదు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి, అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరాచారి, అసోసియేషన్ బాధ్యులు యాస్వాడ అంజయ్య, కట్ట వీరబ్రహ్మం, గాలిపెల్లి శంకరయ్య, యాస్వాడ చంద్రమౌళి, బండ్ల శివప్రసాద్, తిప్పర్తి అంజయ్య, భీష్మాచారి, రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: కరీంనగర్‌లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ వెంకటేశ్వర ఫీడర్ పరిధిలోని కెమిస్ట్‌భవన్, ఎక్స్‌ప్లోరికా స్కూల్, శివ థియేటర్, జ్యోతినగర్‌లో కొంత ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1 ఏడీఈ ఎస్.నరేందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.